## క్లుప్తంగా

### విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి



గుంపర్రులో పోస్టర్ విడుదల చేస్తున్న పసుపులేటి చిన్నబాబు మాదిగ

యలమంచిలి: ఎస్సీ వర్గీకరణ కోసం నవంబర్ 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పసుపులేటి చిన్నబాబు మాదిగ కోరారు. గుంపర్రు గ్రామంలో బుధవారం ఆయన ఎమ్మార్పీఎస్ నాయకులతో కలసి విశ్వరూప మహాసభ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సభ విజయవంతం కోరుతూ ఇప్పటికే కర్నూలు జిల్లా అల్లంపరం నుంచి హైదరాబాద్‌కు పాదయాత్ర ప్రారంభమైందన్నారు. శీతాకాలం పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు చేర్చాలని కోరుతూ నిర్వహించే ఈ సభలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాదిగ సోదరులంతా తరలిరావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కొండేటి వరదరాజు మాదిగ, యలమంచిలి మండల ఇన్‌చార్జి ఈతకోట శేషగిరిరావు మాదిగ, ఈతకోట శ్రీను మాదిగ, సూరి ప్రకాష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

### నేడు సగంచెరువులో జగనన్న ఆరోగ్య సురక్ష

పాలకొల్లు అర్బన్: మండలంలోని సగంచెరువు గ్రామ సచివాలయ ఆవరణలో గురువారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సంగాని వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) పాల్గొని వైద్య శిబిరాన్ని సందర్శిస్తారని వివరించారు.

**కలగంపూడిలో**

యలమంచిలి: మండలంలోని కలగంపూడి గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) పాల్గొంటారన్నారు. శిబిరంలో సీనియర్ వైద్యులు ఉంటారని, గ్రామ ప్రజలంతా ఈ శిబిరాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

### బాధితుడికి చేయూత



పెనుగొండలో సాయం అందిస్తున్న గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవా సంస్థ సభ్యులు

పెనుగొండ: విద్యుత్ షాక్‌తో చేతులు కాళ్లు కోల్పోయిన పెనుగొండకు చెందిన వీరవల్లి నరసింహమూర్తికి గల్ఫ్ శెట్టి బలిజ యువశక్తి సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం రూ.80వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ ఐదేళ్లుగా బాధితులకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. సంఘ సభ్యులు సహకారంతో ఆపదలో ఉన్న వారిని ఆదుకొందామన్న లక్ష్యంతో శెట్టిబలిజలకు సహాయ సహకారాలు అందిస్తూ సేవలను విస్తృతం చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కట్టా శ్రీనివాసరావు, బాలం సత్తిరాజు, వేండ్ర శ్రీను, కొరు అశోక్, వేండ్ర లీలాకృష్ణ, పిల్లి చాముండేశ్వరరావు, గూడాల ఏసు, పిల్లి నాగన్న తదితరులు పాల్గొన్నారు.

### నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పెనుగొండ: వల్లూరు ఫీడర్స్ పరిధిలో నిర్వహణతో వల్లూరు పరిధిలోని గ్రామాలకు గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి సురేష్ కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వల్లూరు నీరుల్లి పాలెం వల్లూరు తోట, కాంబొట్లపాలెం, భీమలాపురం, కరుగోరుమిల్లి, కందరవల్లి, అయోధ్యలంక, మర్రిమూల, పోడూరు మండలంలోని వద్దిపర్రు గ్రామాలకు ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిచి పోతుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

### భారతదేశ సంస్కృతిని చాటి చెప్పాలి

పెనుగొండ: విద్యార్థి స్థాయి నుంచి ప్రతీ ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకుంటూ భారత దేశ సంస్కృతిని చాటి చెప్పాలని పెనుగొండ ఎస్వీకేపీ అండ్ డాక్టర్ కేఎస్ రాజు కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ కె.మచంద్రరాజు అన్నారు. భారత యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ, నెహ్రూ యువ కేంద్రం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా మేరీ మట్టీ-మేరా దేశ్‌ను పెనుగొండ ఎస్వీకేపీ కళాశాలలో బుధవారం నిర్వహించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో పెనుగొండ సీఐ జీవీవీ నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీవీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష నూతన చరిత్ర

**ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి**



నరసాపురం: కోటవద్దపాలెం సచివాలయం వద్ద మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు



పాలకొల్లు అర్బన్: శివదేవునిచిక్కాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో పౌష్టికాహార శిబిరాన్ని పరిశీలిస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

నరసాపురం: జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అమలు రాష్ట్రంలో నూతన చరిత్ర అని ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. పట్టణంలోని 8,9 వార్డులకు సంబంధించి కోటవద్దపాలెం కొండాలమ్మ గుడి వద్ద బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో సంబంధిత వార్డుల ప్రజలకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ పేదల ఆరోగ్య బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, మత్స్యకార సొసైటీల సంఘం జిల్లా అధ్యక్షుడు అంద్రాజు చల్లారావు, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, నరసాపురం సొసైటీ అధ్యక్షుడు షేక్ బులిమస్తాన్, బర్రి జయరాం పాల్గొన్నారు.

**నరసాపురం మండలంలో**

నరసాపురం రూరల్: పేదల ఆరోగ్యానికి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని సీతారామపురం సౌత్ గ్రామ సచివాలయం వద్ద బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దొండపాటి వెంకటేశ్వరరావు (వెంకట్) అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకోసం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యూట్రీషన్ స్టాళ్లను ప్రసాదరాజు పరిశీలించిన ప్రసాదరాజుకు రాగిజావను ఇవ్వగా ఆయన దానిని తాగి సంతృప్తి వ్యక్తం చేశారు. మార్కెట్‌యార్డు చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జడ్పీటీసీ బొక్కా రాధాకృష్ణ, సర్పంచ్ దొండపాటి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్‌నాయుడు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు అంద్రాజు చల్లారావు, జేవీఆర్, అడబాల అయ్యప్పనాయుడు, మైలాబత్తుల శ్రీను, గుంపుల మూర్తిరాజు, కడలి రాంబాబు, కుంచే సువర్ణరాజు పాల్గొన్నారు.

**మొగల్తూరులో..**

మండలంలోని కాళీపట్నం వెస్ట్ గ్రామంలోని హైస్కూల్‌వద్ద జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రసాదరాజు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అన్ని రంగాల్లోనూ ప్రజలు విప్లవాత్మకమైన మార్పులు చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాబ్జి, వైస్ ఎంపీపీ కవురు సీతామహాలక్ష్మి, సర్పంచ్ కవురు సావిత్రి, ఆదినారాయణ, జక్కంశెట్టి ఏడుకొండలు, శరాబంద్, దొంగ నాగమణి, తస్నీడి గిరి, మోకా నారాయణ, కోడి మదన్, కవురు సుబ్రహ్మణ్యం, రేవు రాంబాబు, పోతినేని శ్రీనివాస్, కవురు ఏడుకొండలు, కంబాల సూరిబాబు పాల్గొన్నారు.

**సంపూర్ణ ఆరోగ్యంతోనే జీవన ప్రమాణాలు మెరుగు**

పాలకొల్లు అర్బన్: సంపూర్ణ ఆరోగ్యంతోనే ప్రజల జీవన ప్రమణాలు మెరుగుపడతాయని ఆలోచన చేసి సీఎం జగన్ వాడవాడలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) చెప్పారు. మండలంలోని శివదేవునిచిక్కాల జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. ఐసీడీఎస్ పాలకొల్లు ప్రాజెక్టు సూపర్‌వైజర్ ఎస్.మంగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార శిబిరాన్ని గుడాల గోపి పరిశీలించారు. మెడికల్ ఆఫీసర్లు డాక్టర్లు నవ్యజీవన్, గంగాభవాని, సుధీర్, సత్యజీవన్‌లు 1020 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. అలాగే ఆరుగురికి ఆరోగ్యశ్రీ శస్త్ర చికిత్సల కోసం సిఫార్సు చేశారు. 130 మందికి కంటి పరీక్షలు నిర్వహించి వీరిలో 8 మందికి క్యాటరాక్ట్ ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. అలాగే 80 మందికి కళ్ల జోళ్లు అందించడానికి చర్యలు తీసుకున్నారు. సర్పంచ్ దిడ్ల మణివజ్రం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజుల నాయుడు, చింతలపూడి, దెందులూరు పార్టీ పరిశీలకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి విన్సెస్ట్ బాబు, సొసైటీ త్రిసభ్య కమిటీ అధ్యక్షుడు ర్యాలి శివరామకృష్ణ ప్రసాద్, ఉపసర్పంచ్ ఆకుల నాగమురళి, తిల్లపూడి, గవరపేట సర్పంచ్‌లు నడపన శ్రీనివాసరావు, పాలిమేర వెంకటేశ్వరరావు, మండల పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత చిట్టూరి ఏడుకొండలు, మండల సచివాలయ కన్వీనర్ పార్శి వెంకటరత్నం, కోఆప్షన్ సభ్యులు తండా ఇస్సాక్‌రాజు, పార్టీ మండల కన్వీనర్ ఎం.మైఖేల్‌రాజు, గ్రామ పార్టీ నాయకులు ర్యాలి వర్ధిని పాల్గొన్నారు.

**యలమంచిలిలో..**

యలమంచిలి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రజలందరికీ కార్పొరేట్ వైద్యం అందించాలనేది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. చించినాడ గ్రామంలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో గోపి మాట్లాడుతూ శిబిరంలో గ్రామీణ ప్రజలకు చేస్తున్న వైద్య పరీక్షలు చాలా నాణ్యమైనవన్నారు. గతంలో పెద్ద రోగం వస్తే మరణమే పరిష్కారంగా ఉండేదన్నారు. శిబిరంలో డాక్టర్లు వర్ధనపు సుభాష్‌చంద్ర స్వరూప్, కె.లక్ష్మీ భార్గవి, జాన్‌లియో, రామాంజనేయులు 1404 మంది రోగులను పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. 9 మందిని ఉన్నత వైద్యం నిమిత్తం ఆసుపత్రికి రిఫర్ చేశారు. మరో 247 మందికి కళ్ల పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో దెందులూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకులు యడ్ల తాతాజీ, పార్టీ మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు, సర్పంచ్ దంగేటి రాజమణి, ఉప సర్పంచ్ రుద్రరాజు చిన్న, ఎంపీటీసీ సభ్యురాలు నల్లి సంధ్యారాణి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ముదునూరి లక్ష్మీపతిరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు ముదునూరి రంగరాజు, బర్రె బేబీ శ్రీలక్ష్మి, వడ్డి రారాజు, కటారి నారాయణస్వామి, రేపూరి శ్రీనివాస్, సిరాల సూరిబాబు, దర్శ చిరంజీవి, వీరవల్లి సూర్యనారాయణ, కొప్పినీడి వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు.

**పెనుగొండలో..**

పెనుగొండ: పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు మేలు కలుగుతుందని పెనుగొండ ఎంపీపీ పుతినీడి వెంకటేశ్వరావు(పెద్ద) అన్నారు. బుధవారం పెనుగొండ సచివాలయం-03లో జగనన్న ఆరోగ్య సురక్షను నిర్వహించారు. ప్రతీ సచివాలయం పరిధిలోనూ 1200 మందికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు పోడూరి గోవర్ధన, సర్పంచ్ నక్కా శ్యామలా సోనీ, పెనుగొండ ఏఎంసీ వైస్ చైర్మన్ తానేటి నాగమల్లేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు నక్కా పద్మ, తాడి సుబ్బిరెడ్డి, యువజన విభాగం కార్యదర్శి కొనుకు శ్రీనివాసరావు(జెంట్రీ), పార్టీ నాయకులు చిన్నం రామిరెడ్డి, పంచాయతీ సభ్యుడు ఆదిరెడ్డి సన్యాసిరావు, పట్టణ అధ్యక్షుడు తిక్కిరెడ్డి పవన్‌కుమార్ పాల్గొన్నారు.

**పోడూరులో...**

పోడూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేద కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నారని జిన్నూరు సొసైటీ చైర్మన్ డీటీడీసీ బాబు అన్నారు. జిన్నూరు గ్రామంలో బుధవారం సచివాలయం-2 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. సొసైటీ చైర్మన్ డీటీడీసీ బాబు, సర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు తదితరులు శిబిరాన్ని పరిశీలించి రోగులకు మందుల కిట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు కడలి పద్మావతి, మండల ప్రత్యేకాధికారి ఆదిశేషు, ఎంపీడీఓ డి.సుహాసిని, ఏఎంసీ డైరెక్టర్ జమ్ము మృత్యుంజయరావు, భూపతిరాజు సూర్పరాజు పాల్గొన్నారు.

**పెనుమంట్రలో..**

పెనుమంట్ర: దేశంలో ఏ సీఎం ప్రవేశపెట్టని వినూత్న ప్రజారోగ్య పరిరక్షణ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తూ రాష్ట్ర ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని వెలగలేరు సర్పంచ్ కొవ్వూరి మధువాణి అన్నారు. బుధవారం వెలగలేరు గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి రహిత పాలన అందిస్తూ పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎంకు అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీసుభాషిణి, ఎంపీటీసీ సభ్యులు కర్రి లక్ష్మి, సొసైటీ మాజీ అధ్యక్షులు కొవ్వూరి పుత్రారెడ్డి, ఉపసర్పంచ్ పలివెల విశ్రాంతి, మార్టేరు ఉపసర్పంచ్ కర్రి వేణుబాబు, విద్యా మౌలిక వసతుల కార్పొరేషన్ డైరెక్టర్ కొవ్వూరి వేణుమాధవరెడ్డి, సొసైటీ బోర్డు సభ్యుడు చెల్లూరి ఆదిమూర్తి తదితరులు పాల్గొన్నారు.



నరసాపురం రూరల్: సీతారామపురంసౌత్‌లో పౌష్టికాహార స్టాల్ వద్ద రాగిజావ తాగుతున్న ప్రసాదరాజు



పెనుగొండ: సచివాలయం-03లో ఆరోగ్య సురక్షను ప్రారంభిస్తున్న నాయకులు



పెనుమంట్ర: వెలగలేరులో జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

# పాహిమాం... పరమేశ్వరీ..!




నరసాపురం: శ్రీఅన్నపూర్ణాదేవిగా దర్శనమిస్తున్న రాయిపేట శ్రీ పుంతలో ముసలమ్మ



నరసాపురం రూరల్: చిట్టవరంలో రాజరాజేశ్వరిగా దర్శనమిస్తున్న కనకదుర్గమ్మ



పెనుగొండ: అన్నపూర్ణా దేవిగా మూలవిరాట్ వాసవీ మాత



పెనుగొండ: అన్నపూర్ణా దేవిగా మహిషాసురమర్దనీ



పెనుగొండ: వాసవీ శాంతిథాంలో అన్నపూర్ణా దేవిగా వాసవీమాత



పాలకొల్లు సెంట్రల్: క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో మహాలక్ష్మీదేవి



పెనుమంట్ర: మార్టేరులో ఆకట్టుకున్న శ్రీకనకదుర్గమ్మ అలంకరణ

నరసాపురం: దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు పట్టణంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. పట్టణంలోని వివిధ ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన మండపాల్లో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండ్ల మార్కెట్ వద్ద 39వ దేవీ శరన్నవరాత్రి వార్షికోత్సవాల్లో భాగంగా అమ్మవారిని శ్రీకూష్మాండ దుర్గాదేవిగా అలంకరించారు. చిన్ని రమేష్, సునీత దంపతులు ఆధ్వర్యంలో పూజలు చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు మండెల సత్యనారాయణ, గునిశెట్టి సత్యనారాయణ ఏర్పాట్లు పర్యవేక్షించారు. అలాగే రాయిపేట పుంతలో ముసలమ్మ అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరించారు. గోల్డ్ మార్కెట్ వద్ద స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.

**నరసాపురం మండలంలో..**

నరసాపురం రూరల్: దేవీనవరాత్రుల సందర్భంగా ఆలయాలు గత నాలుగు రోజులుగా కొత్త శోభను సంతరించుకున్నాయి. మండలంలోని పలు ఆలయాలలో చలువ పందిళ్లు వేసి, విద్యుత్ బల్బులతోనూ, సుందరంగా అలంకరించి నిత్యం వివిధ అలంకరణలలో అమ్మవారిని అలకరిస్తున్నారు. లక్ష్మణేశ్వరం గ్రామంలో బుధవార ం అమ్మవారిని ధనలక్ష్మీ దేవిగా అలంకరించారు. ఎల్చిచర్ల గ్రామంలోని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిట్టవరం సెంటర్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారి ఆలయం వద్ద పలువురు దంపతులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కొప్పర్రు, లిఖితపూడి, తూర్పుతాళ్లు, లక్ష్మణేశ్వరం, సారవ తదితర గ్రామాల్లోని ఆలయాలతో పాటు పలు కూడళ్లలో అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సారవలోని ముత్యాలమ్మ అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

**పెనుగొండలో..**

పెనుగొండ: దేవీ శరన్నవరాత్రులు సందర్భంగా అమ్మవార్లు బుధవారం అన్నపూర్ణా దేవిగా దర్శనమిచ్చారు. పెనుగొండలోని నగరేశ్వర మహిషాసురమర్దనీ వాసవీ కన్యకపరమేశ్వరి ఆలయంలో మూల విరాట్ వాసవీ మాత, మహిషాసుర మర్దనీ అమ్మవార్లు అన్నపూర్ణగా దర్శనం ఇచ్చారు. వాస వీ శాంతి థాంలోనూ మరకత శిల వాసవీ మాతను అన్నపూర్ణాదేవిగా అలంకరించి పూజలు నిర్వహించారు.

**పాలకొల్లులో..**

పాలకొల్లు సెంట్రల్: దేవిశరన్నవరాత్రులు సందర్భంగా స్థానిక పంచారామక్షేత్రం శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారిని మహాలక్ష్మీదేవిగా అలంకరించారు. బుధవారం రాత్రి అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నుంచి లక్ష్మీపార్వతి అమ్మవార్లకు లక్ష కుంకుమార్చనలు చేశారు. స్థానిక వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో అమ్మవారిని శ్రీ గయా మాంగళ్య గౌరిగా అలంకరించారు. స్థానిక యడ్లబజారు సెంటర్‌లో శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.

**పెనుమంట్రలో..**

పెనుమంట్ర: శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా శ్రీకనకదుర్గమ్మ అమ్మవారి ఆలయాల వద్ద భక్తులు కుంకుమ పూజలు జరిపారు. అమ్మవార్లను విశేషంగా అలంకరించారు. మార్టేరు గ్రామంలోని శ్రీకనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో సహస్ర కుంకుమార్చన పూజలు చేసి, లలితా సహస్రనామ పారాయణం చేశారు.

### కొప్పర్రులో ఆధ్యాత్మిక శోభ



చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజుకు జ్ఞాపికను అందిస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: కొప్పర్రు గ్రామంలో ఉన్న సీతారామ స్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన ఆధ్యాత్మిక మండపాన్ని చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయల అర్చకులు ప్రసాదరాజుకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేద ఆశీర్వచనాలను అందించారు. తొలుత ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసిన అనంతరం ప్రసాదరాజు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆధ్యాత్మిక మండపాన్ని ఆయన ప్రారంభి మాట్లాడుతూ భక్తిభావాన్ని పెంపొందించుకునేందుకు, ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెపొందించేదుకు ఇటువంటి మండపాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా ఆధ్మాత్మిక మండప నిర్మాణానికి సహకరించిన దాతలను ఆయన అభినందించారు. కార్యక్రమంలో దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ రావి బ్రహ్మాజీ, పాలకవర్గ సభ్యులు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చాగంటి సత్యనారాయణ, రావూరి సురేష్, పోలిశెట్టి మధు, బాబా, అందే కవికుమార్, యాదంరెడ్డి సూరిబాబు, పోలిశెట్టి గోపీనాథ్, పోలిశెట్టి గణేశ్వరరావు, ఏడుకొండల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





### 20న విద్యుత్ అవగాహన సదస్సు

భీమవరం(ప్రకాశం చౌక్): ఆకివీడులోని దుంపగడప వీవీ గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 20న ఉదయం 10.30 గంటల నుంచి సీజీఆర్ఎఫ్ చైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి బి.సత్యనారాయణ విద్యుత్ అవగాహనా సదస్సు నిర్వహిస్తారని ట్రాన్స్‌కో ఈఈ ఫీర్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. సదస్సు అనంతరం ఉదయం 11.30 గంటల నుంచి ఆకివీడు అయి భీమవరం రోడ్డులోని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారు సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తామన్నారు. విద్యుత్ వినియోగదారుల బిల్లుల లోపాలు, ఓల్టేజీ హెచ్చుతగ్గుల సమస్యలు పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. సీజీఆర్ఎఫ్ చైర్మన్‌తో పాటు కమిటీ సభ్యులు ఫిర్యాదులు స్వీకరిస్తారన్నారు. కాళ్ల, ఉండి, ఆకివీడు, భీమవరం, పాలకోడేరు మండలాల విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అహ్మద్ ఖాన్ కోరారు.